This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |

Code No. 54/S/A/T

Set - A

# TELUGU

# తెలుగు

# (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.

3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.

5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 54/S/A/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : 3 గంటలు　　　　　　　　　　　　　　　　　　　　　గరిష్ఠ మార్కులు: 100

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు: వీటి సమాధానాలు మీ జవాబుపత్రంలో రాయాలి. **10 x 1 = 10 మా.**

**1.** మహేంద్రోదయం కావ్య రచయిత ఎవరు?

(A) గురజాడ　　(B) జాషువా

(C) దాశరథి　　(D) విశ్వనాధ

**2.** భాగవతంలో భాగాలకు ఏమని పేరున్నది?

(A) పర్వాలు　　(B) కాండలు

(C) ఖండాలు　　(D) స్కంధాలు

**3.** "ఫల వృక్షం పెంచేవా ఫలము లారగించేవు" - అన్న కవి

(A) జాషువా　　(B) భీమన్న

(C) దాశరథి　　(D) రాయప్రోలు

**4.** ఉప్పు సత్యాగ్రహానికి కదిలిన బాపూజీకి అంజలి పట్టిందెవరు?

(A) ఆంగ్లేయులు　　(B) రాజులు

(C) అబ్బిరాజు　　(D) జనం

5. రాత వల్ల భాషకు సమకూరేది?

(A) క్రమం (B) అలంకారం

(C) బలం (D) స్థిరత్వం

6. దుర్గాబాయికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిరుదు ఏది?

(A) డాక్టర్ (B) పద్మభూషణ్

(C) పద్మశ్రీ (D) కళా ప్రపూర్ణ

7. మన రాష్ట్రంలో ఉన్న గిరిజన తెగలు ఎన్ని?

(A) 22 (B) 33

(C) 45 (D) ఇవేవీ కావు

8. శాస్త్ర దృష్టి పాఠం రచయిత ఎవరు?

(A) కందుకూరి (B) లక్ష్మణరావు

(C) కొడవగంటి (D) వీరెవరూ కాదు

9. తిమ్మక్క రాసిన కావ్యం ఏది?

(A) సుభద్రా కళ్యాణం (B) విష్ణు చిత్తీయం

(C) లలిత (D) రాధా కళ్యాణం

10. జ్ఞానానికి ముడి పదార్థం ఏది?

(A) ప్రజ్ఞ (B) విజ్ఞానం

(C) సమాచారం (D) ఇవేవీ కావు

**11.** శివ తాండవ దృష్యం వర్ణించండి. **5**

**లేదా**

తెలుగు భాషాభివృద్ధికి సూచనలు చేయండి.

**12.** సువర్ణుని గురించి తెల్పండి. **5**

**లేదా**

క్రీడలు అవసరమని నిరూపించండి.

**13.** హిరణ్య కశ్యపుని గురించి రాయండి. **4**

**లేదా**

కొంగ స్వభావం, ప్రవర్తన తెలపండి.

**14.** నాటకరంగ ప్రయోజనాలు తెల్పండి. **4**

**లేదా**

దాశరథి చేసిన ఉద్బోధ తెల్పండి.

**15.** విజయనగర రాజుల పాలన విధానం ఏది? **4**

**లేదా**

వాయు కాలుష్య కారకాలు - నివారణ చర్యలు రాయండి.

**16.** కింది వాటిల్లో ఆరింటికి జవాబులు రాయండి. **6x3=18**

అ. బోయి భీమన్న ఇచ్చిన సందేశం

ఆ. తుల్య భాగా నది జనన వృత్తాంతం

ఇ. జాషువా కవి

ఈ. శ్రీరాముడు విల్లు ఎక్కుపెట్టిన విధం

ఉ. లిపి ప్రయోజనాలు

ఊ. ఏకత్వం సాధించే మార్గాలు

ఎ. దుర్గాబాయి సామాజిక సేవ

ఏ. ఎన్నికల నిర్వహణ

ఐ. పర్యావరణం అంటే ఏమిటి?

ఒ. ఆధునిక సమాచార సేకరణలో సాంకేతికత

17. కింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థ తాత్పర్యాలు రాయండి. **5**

(A) చెప్పుల కాళ్లతోడజని సీమ నృపాలుని సౌధ సీమలో
గొప్పగ గౌరవింపబడి కూరిచి నాడు యశస్సు జాతికిన్
దుప్పటి దుడ్డుకర్రగల తోరపు వృద్ధుడు గాంధి, యిండియా
తిప్పలు దీర్ప బుట్టిన యతి ర్షభుడంచు నుతించె దేశముల్

లేదా

(B) విశ్వ నిగూఢ గుప్తమగు విత్తు రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్య గురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెరుంగని వాడు మర్త్యుడే !

18. పార్వతీశం విదేశీ యనానికి చేసిన ప్రయత్నాలు **5**

లేదా

నిడదవోలు స్టేషనులో పార్వతీశం పాట్లు

19. రైలు ప్రయాణంలో చెన్నయి చేరిన పార్వతీశం పాట్లు **4**

లేదా

చెన్న పట్నంలో పార్వతీశం కొన్న వస్తువులు

20. కింది వాటిల్లో రెంటికి జవాబులివ్వండి. **2x3=6**

(A) పార్వతీశం స్వగ్రామంలో ఆయన ఆలోచనలు

(B) కొలంబో నుంచి పార్వతీశం తండ్రికి రాసిన జాబు

(C) పార్వతీశంను రైలు ఎక్కకుండా పారిస్‌లో జరిగిన ఘటన

**21.** కింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. **3**

(A) నిరుద్యోగం - చేతి వృత్తులు - అధికారికి లేఖ

(B) నైతిక విలువలు - విద్య మిత్రుడికి లేఖ

(C) గ్రామాభివృద్ధికై కలెక్టరుకు వినతి పత్రం

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

(A) వినదగు నెవ్వరు చెప్పిన
విని నంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ !

లేదా

(B) కింది గద్యం చదివి, దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

జానపద సాహిత్యం అతి ప్రాచీనమైంది. జానపద మౌఖిక సాహిత్యంలో గేయాలు, పదాలు, కథలు, సామెతలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి. ఇవి అనుభవాలకు ప్రతీకలు. వీటి ప్రధాన లక్షణం సంక్షిప్తత. ఇది విస్తృత భావాన్ని సైతం ఒక వాక్యంలో చెప్తుంది.

ప్రశ్నలుః

(1) జానపద పదాలు ఏ సాహిత్యంలో ఉన్నాయి?

(2) అనుభవాలకు ప్రతీకలు ఏవి?

(3) సంక్షిప్తత లక్షణం కలది ఏది?

**23.** (A) కింది వాటిల్లో రెంటి అర్థాలు వివరించి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2x2=4**

అ. రాణించు ఆ. దీపం పెట్టు

ఇ. నడుం కట్టు ఈ. కనుమరుగు

లేదా

(B) కింది రెండు పదాలు వివరించి, ఉదాహరణలివ్వండి.

అ. సమాపక క్రియ ఆ. విశేషణం

ఇ. ఉభయాక్షరాలు ఈ. దంత్యం

**24.** ఉపమ లేక ఛేకొను ప్రాస అలంకారాన్ని వివరించండి. **2**

**25.** ద్విపద లక్షణాలు రాయండి. **3**

**లేదా**

"చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాల కున్న నా"

దీనిలో గణాలు గుర్తించి, అది ఏ పద్య పాదమో, దానిలోని యతి ప్రాసలేవో తెల్పండి.

**26.** కింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి. **2**

(అ) వాక్యార్థం (ఆ) స్వర్గ లోకం

(ఇ) సురాసురులు (ఈ) అనర్థం

**27.** కింది పదాల్లో రెంటికి సంధి విశేషాలు తెల్పండి. **2**

(A) అ. అత్యంత ఆ. చిమ్మచీకటి

ఇ. జనోద్ధరణ ఈ. ముందుండు

**లేదా**

(B) "అన్నమయ్య గొప్ప వాగ్గేయ కారుడు. ఆయన గొప్ప భక్తుడు కూడా". వారెన్నో పదాలు రచించారు. ఈ వాక్యంలోని భాషా భాగాలు గుర్తించండి.

**28.** కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1**

అ. అమృతం ఆ. భూజం

ఇ. వైనతేయుడు ఈ. గిరిజ

**29.** కింది పదాలకు ప్రకృతి-వికృతులు రాయండి. **2**

అ. బాస ఆ. కావ్యం

ఇ. వంశం ఈ. ఆహారం

**30.** (A) కింది వాటిల్లో రెంటికి నానార్థాలు రాయండి. **2**

అ. కరంఆ. వర్ణం

ఇ. వాడుఈ. హరి

**లేదా**

(B) కింది వాటిల్లో రెంటికి పర్యాయ పదాలు రాయండి.

అ. రత్నాకరంఆ. పక్షి

ఇ. హస్తిఈ. నిర్జరులు

**31.** మీ పాఠ్యాంశాల ఆధారంగా కింది ఖాళీలు పూరించండి. **3**

అ. శాస్త్ర దృష్టి ______ లాగా విశాలమైనది కాదు

ఆ. కళ యనగా ______

ఇ. గిరిజనులు మాట్లాడే చాలా భాషలకు ______ లేదు.

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, వాటి అర్థాలు రాయండి. **3**

అ. బండఆ. ఫలం

ఇ. సిరిఈ. ధర

ఉ. ఖరంఊ. బతుకు